క్లుప్తంగా

మంత్రి కొండా సురేఖకు చీర బహూకరణ



రఘునాథపల్లి: మండలంలోని కంచనపల్లికి చెందిన పద్మశాలీ రాష్ట్ర నాయకుడు రాపోలు రామ్మూర్తి ఆధ్వర్యంలో మంత్రి కొండ సురేఖను సోమవారం కలిసి నవరాత్రోత్సవాల సందర్భంగా చీర బహూకరించారు. ఈ సందర్భంగా పద్మశాలీ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు మంత్రికి వివరించారు. మంత్రిని కలిసిన వారిలో సంఘం నాయకులు రచ్చ కృష్ణమూర్తి, రాపోలు నవీన్ తదితరులు ఉన్నారు.

భూ ఆక్రమణపై విచారణ చేపట్టాలి

పాలకుర్తి: మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన సర్వేనంబర్ 537లో 15 ఎకరాల బ్రాహ్మణ కుంటలో ఆక్రమణకు గురైన భూమిపై విచారణ చేపట్టాలని గ్రామ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. రవీందర్, కృష్ణ, కొమురయ్య, పెద్దపురం, లక్ష్మయ్య ఉన్నారు.

అత్యధిక సభ్యత్వం నమోదు చేయాలి

పాలకుర్తి: పాలకుర్తి మండల కేంద్రంతో పాటు ఇతర గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు అత్యధికంగా చేయాలని రాష్ట్ర నాయకుడు లేక రాం మోహన్ రెడ్డి అన్నారు. పాలకుర్తిలో సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రైవ్‌ను సోమవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పూసల శ్రీమాన్, దొంగరి మహేందర్, దుంపలి సంపత్, పల్లె కుమార్, ఈర్ల రాజు, రాజేష్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

జఫర్‌గఢ్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని పార్టీ యువజన నాయకుడు సింగపురం ఇమ్మానుయేల్‌రాజ్ అన్నారు. జఫర్‌గఢ్ మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఇమ్మానుయేల్‌రాజ్‌ను సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం వడ్డెగూడేనికి చెందిన పార్టీ ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇల్లందుల బాబు తల్లి బొందమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే తమ్మడపల్లి (ఐ)లో మృతురాలు జంగిలి వెంకటమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

ఝాన్సీరెడ్డి కోలుకోవాలని ప్రత్యేక పూజలు

పాలకుర్తి టౌన్: ప్రమాదంలో గాయపడిన నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి త్వరగా కోలుకోవాలని సోమవారం పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో 365 మెట్లు మోకాళ్లపై గుట్టపైకి ఎక్కి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చీకటాయపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు తండా రవియాదవ్ తమ నాయకురాలు ఝాన్సీరెడ్డి త్వరగా కోలుకోవాలని మోకాళ్లపై నడిచి స్వామివారిని మొక్కుకున్నట్లు తెలిపారు.

శారద కళాకారుల ప్రదర్శన

లింగాలఘణపురం: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ ఆదేశాల మేరకు మండలంలోని కొత్తపల్లి, సిరిపురం, గుమ్మడవెల్లి, జీడికల్ గ్రామాల్లో సిరిగిరి జాలయ్య శారద కళాకారుల బృందం కళా ప్రదర్శనలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఆదివారం కొత్తపల్లిలో, సోమవారం రాత్రి వడిచర్ల ప్రదర్శన నిర్వహించారు. అదే విధంగా నెల్లుట్లలో జగన్నాథం కళా బృందంచే భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో చెక్క బొమ్మల ఆటను ప్రదర్శించారు.


సన్మానం

జఫర్‌గఢ్: ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన గంగిశెట్టి ప్రమోద్‌కుమార్‌తో పాటు వాసవీ వనిత జిల్లా అధ్యక్షురాలు పడకంటి వరూధునిని మండల అర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు ఆదివారం రాత్రి సన్మానించారు.

పరామర్శ

జఫర్‌గఢ్: వడ్డెగూడేనికి చెందిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇల్లందుల బాబు తల్లి బొందమ్మ మృతి చెందింది. కాగా, ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు.

తెలుగు సాహితీ కళాజాతరకు శ్రీధర్‌కు ఆహ్వానం



దేవరుప్పుల: ఈ నెల 19, 20 తేదీల్లో ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో తలపెట్టిన ప్రపంచ తెలుగు సాహితీ కళాజాతరకు అంబాల శ్రీధర్‌గౌడ్‌కు ఆహ్వానం అందింది. ఈ కళాజాతరలో యువ కళఆకారులు, సాహితీవేత్తలు, కవులు తదితరులు పాల్గొని నిర్దేశిత సమయంలో ప్రతిభ కనబర్చి వరల్డ్ గిన్నీస్‌బుక్ రికార్డును కైవసం చేసుకునే అవకాశం ఉందని శ్రీధర్ తెలిపారు.

అంగట్లో అరకొర సౌకర్యాలు

- ఇబ్బంది పడుతున్న క్రయ, విక్రయదారులు



బచ్చన్నపేట రోడ్డుపై నిర్వహిస్తున్న అంగడి

బచ్చన్నపేట: మండలంలోని పలు గ్రామాల్లో వారాంతపు సంత(అంగడి)లు నిర్వహిస్తుండడంతో గ్రామస్తులకు కూరగాయల తిప్పలు తప్పినా.. అక్కడ సౌకర్యాల లేమితో ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో కూరగాయలను కొనుగోలు చేసేందుకు బచ్చన్నపేట లేదా నర్మెట, చేర్యాల సంతకు వెళ్లేవారు. ఇటీవల కూరగాయల విక్రయదారులు వ్యాపారం బాగుండాలని గ్రామాల్లో రోజుకో చోట కూరగాయల విక్రయాల సంతను నిర్వహిస్తున్నారు. వారాంతపు సంతలో కూరగాయలే కాకుండా నిత్యావసర వస్తువులు కూడా లభిస్తాయి. బచ్చన్నపేట మండల కేంద్రంలో విక్రయించే తాజా కూరగాయలను కొనుగోలు చేయడానికి మండల ప్రజలే కాకుండా సిద్దిపేట జిల్లాలోని మద్దూరు, చేర్యాల, కొమురవెల్లి, యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు, రాజపేట మండలాలతో పాటు జనగామ మండలానికి చెందిన గ్రామాల ప్రజలు వచ్చి కొనుగోలు చేస్తారు. మండల కేంద్రంలోని సంతతో సంవత్సరానికి గ్రామ పంచాయతీకి రూ. లక్షల్లో ఆదాయం వస్తున్నా సరైన సౌకర్యాలు కల్పించడం లేదు. దాంతో చిరువ్యాపారులు, వినియోగదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారులు

మూత్రశాలలు ఏర్పాటు చేయాలి



మండల కేంద్రంలో నిర్వహిస్తున్న వారాంతపు కూరగాయల సంతలో చాలా మంది మహిళలే కూరగాయలను విక్రయిస్తుంటారు. వాటిని కొనుగోలు చేసేందుకు చాలా మంది మహిళలే వస్తుంటారు. సంతకు వచ్చే వారు మూత్రశాలలు లేక అవస్థలు పడుతున్నారు. వారి సౌకర్యార్థం మూత్రశాలలు ఏర్పాటు చేయాలి.

– కల్లెం శైలజ, బచ్చన్నపేట

సంతను ఖాళీ ప్రదేశంలోకి మార్చాలి



బచ్చన్నపేట నుంచి ఆలేరు పట్టణానికి వెళ్లే ప్రధాన రహదారిపై వారాంతపు సంతను నిర్వహిస్తుండడంతో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సంతను ఖాళీ ప్రదేశంలోకి మారిస్తే బాగుంటుంది. సంత రోడ్డుపై ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

– గొలకొండ రాజయ్య

ప్రజలకు అందుబాటులో ఉంటా..

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి టౌన్: నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. పాలకుర్తిలో సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పునఃప్రారంభోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం క్యాంపును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా క్యాంపు కార్యాలయానికి వచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. పాలనాపరమైన అంశాలపై క్యాంపు కార్యాలయంలో సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కర్త హనుమండ్ల తిరుపతిరెడ్డి, పాలకుర్తి, తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులులు రాపాక సత్యనారాయణ, జాటోత్ హమ్యానాయక్, పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, సురేష్‌నాయక్, శ్రీరామ్, సంతోష్, వీందర్‌రెడ్డి, సురేష్, రాఘవరావు, నిరంజన్‌రెడ్డి, గడ్డం యాకసోమయ్య,గంగు కృష్ణమూర్తి, యాకాంతరావు, శ్రీనుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలి

సేవాలాల్ మహరాజ్ స్ఫూర్తితో గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని పెద్ద తండా(కే)లో సోమవారం సేవాలాల్ మహరాజ్, మేరా మాయాడిల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెలే దంపతులు గిరిజనులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిజనులతో కలిసి నృత్యం చేశారు. కార్యక్రమంలో విగ్రహప్రతిష్ఠ నిర్వాహకులు లావుడ్యా భాస్కర్, బాలజీనాయక్, మల్లు నాయక్, గుగులోత్ లచ్చిరామ్, మోహన్, రాందాస్, కాంగ్రెస్ నాయకులు రాపాక సత్యనారాయణ, కుమారస్వామి, రాఘవరావు, యాకంతరావు, జలగం కుమార్, పోగు శ్రీను పాల్గొన్నారు.

చిరువ్యాపారులకు జీవనాధారం పత్తి

చిల్పూరు: లక్షలాది మంది చిరువ్యాపారులు, కార్మికులు, వారి కుటుంబాలకు పత్తి జీవనాధారంగా మారిందని దేశ్ పాండే ఫౌండేషన్ ఫీల్డ్ ఫెసిలిటేటర్ శరత్‌బాబు అన్నారు. మండలంలోని వెంకటేశ్వరపల్లిలో సోమవారం ప్రపంచ పత్తి దినోత్సవం సందర్భంగా పత్తి పండించే రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు.

బెల్ట్ షాపులు మూసి వేయాలి



రఘునాథపల్లి: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

రఘునాథపల్లి: మండలంలో పేదల బతుకులు చిద్రం చేస్తున్న బెల్ట్ షాపులను పూర్తిగా మూసివేయాలని సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని నిడిగొండలో సోమవారం నిర్వహించిన సీపీఎం గ్రామశాఖ మహాసభలో ఆ పార్టీ నాయకుడు నామాల యాదగిరి పార్టీ జెండా ఆవిష్కరించారు. బెల్ట్ షాపులను అరికట్టాలని గ్రామాలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన మహాసభలో మహేందర్ మాట్లాడుతూ గ్రామాల్లో విచ్చలవిడిగా వెలసిన బెల్ట్ షాపులతో పచ్చని సంసారాలు బుగ్గిపాలవుతున్నాయని, యువత బానిసలై అర్థాయుషుతో తనువు చాలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పొద్దంతా పనిచేసిన కూలీ మద్యానికి వెచ్చిస్తూ పేదలు ఆర్థిక చితికిపోతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ సందర్భంగా నూతన గ్రామశాఖ కార్యదర్శిగా నామాల యాదగిరి, సహయ కార్యదర్శిగా కక్కెర్ల రామనర్సయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభలో వంగ సత్తిరెడ్డి, ఊరడి రాజేందర్, పుట్టల బుచ్చయ్య, జ్యోతి కృష్ణ, గోపగోని వెంకటేశ్వర్లు, మేకల యాదగిరి, రాసమల్ల శ్రీనివాస్, నరసింహులు, యాదగిరి, ఎల్లేష్, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన ధరలతో సామాన్యులకు భారం

బచ్చన్నపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇష్టానుసారం పెంచుతున్న ధరలతో సామాన్యులపై అధిక భారం పడుతోందని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. మండలంలోని నారాయణపురంలో గ్రామమహా సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. రాజు, ఎల్లయ్య, రాములు, లక్ష్మణ్, సుధాకర్ , బాలయ్య, లక్ష్మి, సరిత, నజియా, హేమలత, మంజుల పాల్గొన్నారు.

రక్షణ కిట్లను సద్వినియోగం చేసుకోవాలి



రఘునాథపల్లి: అవగాహన కల్పిస్తున్న భాస్కర్‌రావు

స్టేషన్‌ఘన్‌పూర్: గీత కార్మికులు తాటిచెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదాలకు గురికాకుండా ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ మోకులను సద్వినియోగం చేసుకోవాలని ఎక్సైజ్‌శాఖ స్టేషన్‌ఘన్‌పూర్ సీఐ భాస్కర్‌రావు అన్నారు. డివిజన్‌కేంద్రమైన స్టేషన్‌ఘన్‌పూర్‌లో కేజీకేఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల రఘురాములు ఆధ్వర్యంలో మండల పరిధిలోని గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలైన సేఫ్టీ మోకుల వినియోగంపై సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సీఐ మాట్లాడారు. గీత కార్మికులను ప్రమాదాల నుంచి రక్షించేలా రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కిట్లను ఏర్పాటు చేసిందని, కిట్ల వినియోగంపై గీత కార్మికులు విధిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో కేజీకేఎస్ జిల్లా అధ్యక్షుడు కుర్ర ఉప్పలయ్య, రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకటి రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు జొన్నగొని శ్రీనివాస్, శంకరయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

అవగాహన

పాలకుర్తి టౌన్: తాటిచెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదాల బారిన పడకుండా గీతకార్మికులకు ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ మోకులను పంపిణీ చేస్తోందని ఎక్సైజ్ సీఐ సంతోష్‌రెడ్డి అన్నారు. పాలకుర్తిలో రక్షణ కిట్లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా ట్రెయినర్, బాల్నె వెంకటమల్లయ్య, రవీందర్, నాగన్న, మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యశాఖ సభలో ప్రొటోకాల్ రభస

స్టేషనస్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రంలోని రిజర్వాయర్‌లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ సందర్భంగా సోమవారం నిర్వహించిన సమావేశంలో ప్రోటోకాల్ విషయమై రభస జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఎమ్మెల్యే కడియం ప్రసంగంతో సమావేశం ముగియగా అక్కడ ఉన్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, ముదిరాజ్ కులస్తుడైన నీల శ్రీధర్ తనను వేదికపైకి పిలువకుండా అవమానించారంటూ ఎమ్మెల్యే కడియం దృష్టికి తీసుకెళ్లారు. ఒకవైపు ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదుగాలని చెబుతూనే మరోవైపు తనను ఎందుకు పిలువలేదని మత్స్యసొసైటీ వారిని ప్రశ్నించారు. ఇందుకు కడియం స్పందిస్తూ పార్టీ కార్యక్రమం కాదని, ప్రభుత్వ కార్యక్రమమని చెప్పారు. కాగా, నీల శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర వర్గం కావడంతోనే వేదికపైకి పిలువలేదని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో నివురుగప్పిన నిప్పులా కడియం, ఇందిర మధ్య వైరం పెరుగుతుంటే ఈ ఘటన దానికి ఆజ్యం పోసినట్లు అయింది. అయితే సమావేశం ముగిశాక ఎంపీ, ఎమ్మెల్యే అక్కడి నుంచి వెళ్లిన తర్వాత ఈ విషయమై ముదిరాజ్ మహాసభ, మత్స్యసొసైటీ నాయకులను నీల శ్రీధర్ ప్రశ్నించారు. ప్రోటోకాల్ ప్రకారం తనను కాకుండా ఇతర గ్రామస్తులను వేదికపైకి ఎలా పిలిచారని అడుగగా కాసేపు వాగ్వాదం జరిగింది. అనంతరం కుల పెద్దలు నచ్చచెప్పడంతో సద్దుమణిగింది.

ఆటోను ఢీకొన్న ట్రాక్టర్.. కూలీలకు తీవ్ర గాయాలు

రఘునాథపల్లి: కూలీలతో వెళ్తున్న ఓ ఆటోను ట్రాక్టర్ ఢీ కొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని కోమల్ల శివారు చింతలగూడెంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని జాఫర్‌గూడెం గ్రామానికి చెందిన జెల్లబోయిన మహిపాల్ తన ఆటోలో స్వగ్రామానికి చెందిన కూలీలను ఇతర గ్రామాల్లో పత్తి తీసేందుకు తీసుకెళ్తున్నాడు. కోమల్లలో పత్తి తీసేందుకు వెళ్లిన కూలీలను సాయంత్రం ఆటోలో జాఫర్‌గూడెం తీసుకెళ్తుండగా చింతలగూడెం సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్.. ఆటోను ఢీ కొట్టింది. దీంతో ఆటోలో ఉన్న జెన్నబోయిన అండాలు, ప్రవళికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని క్షతగాత్రులను జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కాగా, ఘటనపై ఫిర్యాదు అందలేదని ఎస్సై డి.నరేశ్ తెలిపారు.

కారు–ఆర్టీసీ బస్సు ఢీ.. ఒకరికి గాయాలు

జనగామ రూరల్: కారు– ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఒకరికి గాయాలు అయిన ఘటన సోమవారం సాయంత్రం మండలంలోని హైదరాబాద్–వరంగల్ హైవే యశ్వాంతాపూర్ యూటర్న్ వద్ద చోటు చేసుకుంది. స్థానికులు వివరాల ప్రకారం హనుమకొండ నుంచి జనగామకు వస్తున్న తొర్రురు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు యశ్వాంతాపూర్ యూటర్న్ వద్ద హైదరాబాద్ నుంచి నర్సంపేటకు వెళ్తున్న కారు వేగంగా బస్సు వెనకాల ఢీకొట్టింది. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న రాజుకు గాయాలు కాగా ఆస్పత్రికి తరలించారు. కారు ముందుబాగం నుజ్జునుజ్జు కాగా అందులో ప్రయాణిస్తున్న నలుగురికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కొనసాగుతున్న దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు



జనగామ: అన్నదానం ప్రారంభిస్తున్న హరిశ్చంద్రగుప్త



స్టేషన్‌ఘన్‌పూర్: అమ్మవారిని కరెన్సీనోట్లతో అలంకరించిన భక్తులు



హోమం చేస్తున్న భక్తులు



బచ్చన్నపేటలో..

జనగామ: శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా జనగామ పట్టణం పాత బీట్ బజార్ గణేశ్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండపం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్రగుప్త ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అయిత శ్రీకాంత్, బుస్సా పాండు, సోమ హనుమంతరావు, హరిప్రసాద్, గోవింద్ లోహియా, బచ్చు అశోక్, మరియాల శ్రీకాంత్, గోవింద్, నర్సింగ్,సత్తు తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి అలంకరణలో అమ్మవారు

స్టేషన్‌ఘన్‌పూర్: శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా డివిజన్ కేంద్రమైన స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లితో పాటు మండలంలోని తాటికొండలో కనకదుర్గా అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. శివునిపల్లిలోని బరోడా బ్యాంకు వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో ఐదోరోజైన సోమవారం అమ్మవారిని మహాలక్ష్మీఅమ్మవారిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితులు వినయ్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజలలో భక్తులు కేశోజు అమరేందర్, గోరంతల రాజు, దిడ్డి సత్యం, కొడ లక్ష్మణ్, తిరుపతి, శరత్ పాల్గొన్నారు. అదేవిధంగా ఘన్‌పూర్‌లో శ్రీమాతాదేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా పూజారి శేఖర్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం అన్నదానం చేపట్టారు. ఘన్‌పూర్‌లో మెడ్‌ప్లస్ కాలనీ వద్ద పూజారి బ్రహ్మశ్రీ నర్సింగోజు బ్రహ్మాచార్యులు ఆధ్వర్యంలో భక్తులు విశేష పూజలు చేపట్టారు. ఆయా పూజల్లో కొలిపాక సతీష్, గడ్డం కృష్ణమూర్తి, గన్ను కార్తీక్, బంగ్లా శ్రీను, గడ్డం విష్ణు, వేళ్ళ సురేందర్, గన్ను ఉమాశంకర్, రంజిత్, వినయ్, దిలీప్, వంశీ, తరుణ్, సతీష్ పాల్గొన్నారు.

తాటికొండలో

మండలంలోని తాటికొండలో కనకదుర్గా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో పూజలను పురోహితుడు జీడికంటి వరుణాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి అభిషేకం, అర్చన, నిత్యహోమం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. పండుగ రాజేశ్వర్, బుచ్చయ్య, కనకయ్య, పర్శ రాజు, నారబోయిన గోపాల్, రాములు, నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతకు పూజలు

బచ్చన్నపేట: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత విగ్రహాలకు సోమవారం భక్తులు పూజలు నిర్వహించారు. దాతలు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

చిన్నపెండ్యాలలో చండీ హోమం

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలో దేవీనవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం హనుమాన్ టెంపుల్ యూత్ ఆధ్వర్యంలో మహా చండీ హోమం నిర్వహించారు. హోమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు గజ్జెల దామోదర్ –వేదవతి దంపతులతో పాటు రవీందర్‌రెడ్డి, పూజరిరాజయ్య, గుర్రపు వెంకటేశ్వర్లు, పేరాల నాగభూషణం, క్రాంతి పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాదం వితరణ చేశారు.

లలితా త్రిపుర సుందరిదేవి అలంకరణలో అమ్మవారు


పాలకుర్తి టౌన్: సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు లలితా త్రిపుర సుందరీదేవి అలంకరణలో చండికా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చన, చండీహోమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ సల్వాది మోహన్‌బాబు, సూపరింటెండెంట్ వెంకటయ్య, అర్చకులు డీవీఆర్ శర్మ, అనిల్‌కుమార్‌శర్మ, మత్తగజం నాగరాజు, చండి ఉపాసకులు అయ్యదేవర నాగరాజు శర్మ, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా కన్వీనర్‌గా మహేష్



జనగామ: జనగామ మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్‌గా రెడ్డబోయిన మహేష్‌ను నియమించారు. ఈ మేరకు సోమవారం డీసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నియామక పత్రం అందజేశారు. సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ దాసరి క్రాంతి, మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గాజె అనిల్, గ్రామ శాఖ అధ్యక్షుడు దండబోయిన ధర్మేందర్ ఉన్నారు.

ఎన్నిక



నర్మెట: హన్మంతాపురం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా యాట వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న సంఘ సభ్యులు నూతన కమిటీలో ఉపాధ్యక్షుడిగా ఇట్టబోయిన రాజు, ప్రధాన కార్యదర్శిగా మాచర్ల చిన్న రాజయ్యలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పండుగ అంజయ్య, యాదగిరి, అనిల్, బిక్షపతి, ఇట్టబోయిన మహేష్, చిన్న మైసయ్య, మాచర్ల లింగయ్య, రవి, గట్టయ్య, యాట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ సేవా సమితికి ఫ్రీజర్ అందజేత



జనగామ: జనగామ అంబేడ్కర్ సేవా సమితి అసోసియేషన్‌కు జనగామకు చెందిన సామాజిక సేవా కర్త రామిని హరీశ్ ఫ్రీజర్‌ను అప్పగించినట్లు సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లిగారి రాజు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రెండు ఉచిత అంబులెన్స్ సర్వీసులను అందించి, అత్యవసర సమయంలో ఉచితంగా సేవలందించారన్నారు. కరోనాతో మరణించిన వారి కుటుంబాలు ముందుకు రాని సమయంలో అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు సర్వీసు చేసే మానవతా వాదులకు పీపీఈ కిట్లు అందించి హరీశ్ దాతృత్వం చాటుకున్నారన్నారు. గతంలో డెడ్‌బాడీ ఫ్రీజర్ ఇచ్చిన రామిని హరీశ్, ప్రస్తుతం యంత్రం రిపేరుకు రావడంతో కొత్తగా కొనుగోలు చేసి మరోసారి అందించారన్నారు. మల్లిగారి రాజు ఆధ్వర్యంలో ఫ్రీజర్ అవసరమైన వారికి అందిస్తున్నారు.


రైతులకు వెంటనే రుణమాఫీ పూర్తి చేయాలి



అశోక్‌ను సీపీఐలోకి ఆహ్వానిస్తున్న రాజారెడ్డి

రఘునాథపల్లి: ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు వెంటనే రుణమాఫీ పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో మండల కౌన్సిల్ సభ్యుడు గందె వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2 లక్షల రుణమాఫీపై ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా అందరికీ మాఫీ చేయాలన్నారు. ఇళ్లు, రేషన్‌కార్డులు లేని పేదలకు వెంటనే మంజూరు చేయాలన్నారు. ఈ సందర్భంగా కుర్చపల్లి గ్రామానికి చెందిన సాధం అశోక్ పార్టీ కార్యాలయంలో రాజారెడ్డి సమక్షంలో సీపీఐలో చేరారు. సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, మండల కార్యదర్శి కావటి యాదగిరి, మడికంటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి పాటుపడుతున్న మోదీ



మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

జఫర్‌గఢ్: రైతుల సంక్షేమానికి మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని బీజేపీ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్‌గౌడ్ అన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద 18వ విడత రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తలు ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కాల్వ రవీందర్, గడ్డం లింగస్వామి, పందిబోయిన యాదగిరి, గణేష్‌గౌడ్, సింగారపు రమేష్, మారపల్లి బాబు, దుద్దుల చంద్రమౌళి, ఇల్లందుల సారయ్య పాల్గొన్నారు.